ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 276 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కృష్ణన్,డిపిఓ తరుణ్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కష్టపడిన వారిదే భవిష్యత్
-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జులై 3, ప్రభాతవార్త ః
చదువులో విద్యార్థులు పేదవారు కాదని, కష్టపడి చదివిన వారే జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 30 లక్షల సహకారంతో అభివృద్ధి పరిచిన తరగతి గదులు, క్రీడా స్థలం, మూత్రశాలలు, ఫిర్నిచర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారు కావచ్చు కాని చదువులో విద్యార్థులు మాత్రం పేదవారు కాదని అన్నారు. విద్యార్థులు నిరంతరం చదువుపైనే దృష్టి పెట్టాలని, అదే విదంగా చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ దశలో కష్టపడి చదివిన వారికే మంచి భవిష్యత్ ఉంటుందని, జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారని సూచించారు. ఇంట్లో టీవీ, సెల్‌ఫోన్ చూడకుండా ఉండి, ఇంట్లో ఉన్న తల్లిదండ్రులను కూడ పిల్లలు చదువుకునే సమయంలో టీవీలకు దూరంగా ఉండాలని తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. చదువుకున్న వారికే అవకాశాలు ఎన్నో ఉన్నాయని, సీఎం కేసీఆర్ తెలంగాణలో ఎన్నో అవకాశాలు కల్పించారని తెలిపారు. ఉన్నత పాఠశాలల అభివృద్ధికి రూ 7003 కోట్ల నిధులను వెచ్చించారని చెప్పారు. ంతో పాఠశాల భవణాలు, తరగతి గదులు, వంటగదులు నిర్మించబడ్డాయని, మద్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమ అనంతరం స్వంత ఖర్చులతో గ్రామ సర్పంచ్ బాబు యాదవ్ విద్యార్థులు బూట్లను పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, ఎంపిటిసి రఘు, నాయకులు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూడూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదునీకరించిన గదులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ మరియు 5వ తరగతిలో రెసిడెన్షియల్ ప్రవేశం కొసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లాకు మొత్తం 38 నాన్ రెసిడెన్షియల్,38 రెసిడెన్షియల్ సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.గ్రామీణ ప్రాంత షెడ్యూల్డ్ కులాల కుటుంబాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు,పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2.లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థులు 1 -06-2017 నుండి 31-05-2018 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని అందజేశారు.దరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్ -10 కొత్త కలెక్టరేట్ కార్యాలయంలో పొందగలరు పూర్తి చేయబడిన నిర్ణీత దరఖాస్తు ఫారంకు కులం,ఆదాయం ధ్రువపత్రములు,పుట్టిన తేది మున్సిపాలిటీ/తహసీల్దార్) మరియు ఆధార్ ధృవపత్రములు జతచేసి ఈ నెల 15వరకు అందజేయాలన్నారు.పూర్తి వివరాలకు 9908690240 నెంబర్‌కు సంప్రదించగలరు.

ముంచుకొస్తుంది పాలిథీన్ కవర్ల ప్రళయం

- నిలువెల్లా వణుకు పుట్టిస్తోంది ప్లాస్టిక్ భూతం
- తూతూ మంత్రంగా మున్సిపాల్ అధికారుల తనిఖీలు
- కుప్పలు కుప్పలుగా పెరుకుపోతున్న పాలిథిన్ కవర్ల వ్యర్థాలు
- ఎన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిన మారని ప్రజానీకం

షాద్‌నగర్, జూలై 3 (ప్రభాతవార్త) :
కంటికి కనిపించనీ ఓ ప్రళయం... భూ మండలాని శాసిస్తూ ప్రతి ఇంట్లో తిష్ట వేస్తుంది ఈ ప్లాస్టిక్ భూతం... మానవ జీవితాన్ని దహించి వేయడానికి స్లో ఫాయిజన్‌లా మనుగడను సహితం నాశనం చేసే స్థాయికి చేరుకుంటుంది ఈ పాలిథీన్ కవర్ల ప్రళయం... ఇలాంటి ప్రళయ భూతాన్ని నివారించాలనే లక్ష్యంతో జులై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త చిన్న కథనం...
రోజు రోజుకు ఎంతో అభివృద్ధి చెదుతున్న షాద్‌నగర్ నియోజకవర్గంలో పాలిథిన్ కవర్ల వాడకం సహితం అలాగే పెరిగిపోతూ... జీవావరణానికి, పర్యావరణానికి ముప్పు తేస్తూ భవిష్యత్తు మనుగడకు నిలువెల్లా వణుకు పుట్టిస్తోంది ఈ "ప్లాస్టిక్ భూతం"... గతంలో ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవాన్ని పురస్కారించుకొని పాలిథిన్ వాడకాన్ని పూర్తిగా నివారించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు, మున్సిపాల్ అధికారులకు పదే పదే సూచనాలు సహితం చేశారు. అయిన షాద్‌నగర్ నియోజకవర్గంలో మాత్రం అధికారులు అదేమి పట్టనట్లు వ్యవహస్తున్నారని పలువురు పర్యావరణ పరిరక్షణ హితులు ఆరోపిస్తున్నారు. మరో ప్రక్కన ప్రజల్లో కూడ చైతన్యం తీసుకువచ్చినా, పాలిథిన్ సంచుల వాడకంపై ఏలాంటి మార్పు రావడం లేదని అధికారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, మున్సిపాల్ అధికారులు ఈ పాలిథిన్ ప్రళయాన్ని నివారించడానికి మరింత కఠినంగా వ్యవహరించకపోతే పెను ముప్పు తప్పదని పలువురు పేర్కొంటున్నారు.

ఎటు చూసిన పాలిథిన్ వ్యర్థాలే..

షాద్‌నగర్ పట్టణంలో ఖాళీ స్థలాలతో పాటు శివార్లల్లో ఎటు చూసిన పాలిథిన్ సంచులే... ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. పండ్లు, కూరగాయల, పాల వ్యాపారుల దగ్గరి నుంచి షాపింగ్ మాల్స్, రైతు బజార్ల వరకు ఇలా ఎక్కడ పడితే అక్కడ ఈ పాలిథిన్ సంచులు యధేచ్ఛగా వాడుతున్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న పాలిథిన్ కవర్లపై నిషేదం మూనళ్ల ముచ్చటగా మారిపోయింది. దీంతో చెత్త నిండిపోయి రహదారులపై ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. గాలి వీస్తే చాలు ఇళ్లలోకి ఎగిరివచ్చి పడుతున్నాయి పాలిథిన్ కవర్లు. ప్లాస్టిక్ వ్యర్థాలతో చాలా వరకు మురుగు కాల్వలు, డ్రైనేజీలు, ఖాళీ ప్రదేశాలు నిండిపోతున్నాయి. దీంతో ఆయా కాలనీల్లోకి మురుగు నీరు చేరి దోమలు పెరిగిపోయి విషజ్వరాలు వచ్చే అవకాశం లేకపోలేదని విమర్శలు వినిపిస్తున్నారు.

కుప్పలు కుప్పలుగా పెరుకుపోతున్న ఫాలితిన్ కవర్లు..

చెత్తలోని పాలిథిన్ సంచులు తిని పశువుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.

ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి...

ప్రపంచ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని బలమైన నినాదాలతో ప్లాస్టిక్‌ను నివారిద్దాం... పర్యావరణనాన్ని కాపాడుదాం అంటూ పెద్ద ఎత్తున ప్లాస్టిక్ నివారణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిస్తున్నా... ఇవీ ఆచరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు సహితం వినిపిస్తున్నాయి. పర్యావరణాన్ని రక్షించడంలో నినాదాలకే పరిమితమైపోయారని, అడపదడప కొన్ని షాపుల్లో తనిఖీలు చేసి వదిలేస్తున్నారు. ఇకనైనా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్రకృతిని పదిలంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. జీవావరణానికి, పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిన ఈ ప్లాస్టిక్ భూతం అంతము చేయాలంటే అధికారుల్లో, ప్రజల్లో చైతన్యం వస్తేనే పూర్తిగా అరికట్టగలుగుతామని నిపుణులు అంటున్నారు.

నివారణకు ఇలా....

1. ఇళ్లలోని చెత్తను పారిశుద్య సిబ్బందికి ఇచ్చేముందు ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయాలి. డంపింగ్ యార్డుకు అవి చేరకుండా అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ ఉండాలి.
2. నీళ్లు తాగడానికి స్టీల్, రాగి, గాజు సీసాలను వాడాలి. ప్లాస్టిక్ బాటిళ్లను దూరం చేయాలి.
3. భోజనాలకు, టిఫిన్లకు ప్లాస్టిక్‌తో తయారు కాని ప్లేట్లను మాత్రమే వినియోగించాలి.
4 .ఒక సారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని క్రమేణా తగ్గించాలి. ప్లాస్టిక్ సీసాలు, చెంచాలు, కప్పులు, ప్లేట్లను కొనడానికి స్వస్తి పలకాలి.
5. రైతు బజార్లు, కిరణాదుకాణాలు, టిఫిన్ సెంటర్లు, షాపింగ్ మాల్స్, చికెన్ - మటన్‌సెంటర్లకు వెళ్లే వారు బ్యాగులు, స్టీల్ డబ్బాలను తమ వెంట విధిగా తీసుకువెళ్లాలి.

ఖాళీ ప్రదేశాల్లో ఇలా...

6. ప్లాస్టిక్ సీసాలను, ప్లేట్లను, కప్పులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డస్ట్‌బిన్‌లలో వేస్తుండాలి. రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్కులు, సినిమా హాళ్లు ఇతర పబ్లిక్ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత.

నిషేదిత జాబితా...

1. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వుస్తువుల తయారీ, అమ్మకం, వాడకాన్ని గతేదాదే ప్రభుత్వం పూర్తిగా నిషేదించింది. 120 మైక్రాన్ల కవర్లను వరకు ఉన్న కవర్లను అసలు వాడకూడదని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి.
2. 100 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన పీవీసీ బ్యానర్లు, బెలూన్లకు కట్టే ప్లాస్టిక్స్ స్టిక్స్ వంటివి పూర్తిగా నిషేదం.
3. ప్లాస్టిక్ స్టిక్స్, ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, ఐస్‌క్రీం పుల్లలు, క్యారీ బ్యాగ్స్‌తో ప్యాకింగ్ చేయడం వంటివి వాడటం నిషేదించారు.
4. సిగరెట్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ చెందాలు, ముళ్ల చెంచాలు, ప్లేట్లు, కత్తులు, ధర్మకోల్‌తో చేసి ఆలంకరణ వస్తువులు, కప్పులు,, స్టిక్కర్లు, స్ట్రాలు, మిటాయి డబ్బాలు లాంటివి సహితం ప్రభుత్వాలు నిషేదించడం జరిగింది.

కవర్ల వాడకం పూర్తిగా మానేయాలి...

- ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిషేదించాలంటే ప్రజల్లో, అధికారుల్లో ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్థల గురించి పూర్తి అవగాహన ఉండాలి. ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టల కొద్ది పేరుకుపోతుండటంతో ఇకనైనా కవర్ల వాడకం పూర్తిగా మానివేస్తేనే జీవరాసినైనా, పర్యావరణానైనా కాపాడుకోగలుతాం.

- కృష్ణరాజ్, అయ్యవారిపల్లి, ఫరూఖ్‌నగర్ మండలం.

ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించాలి...

ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేదించలంటే పంచాయితీలు, మున్సిపాలిటీ, స్థానిక సంస్థల అధికారులు, పోలీసులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిషేదించగలుతాం. ప్రజల్లో కూడ ప్లాస్టిక్ వాడకంపై అవగాహణ రావాలి.

- శివ, చటాన్‌పల్లి, షాద్‌నగర్.

ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా
- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగిన వైనం
- పేదలకు ఇళ్ల స్థలాలు,డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 3, ప్రభాతవార్త
ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేధిక ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రజా సంఘాల నాయకులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. దీనిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ప్రజా సంఘాల పోరాట వేధిక రాష్ట్ర నాయకులు డిజి నరసింహరావులు పాల్గొని ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రజలకు వంద గజాల స్థలం ఇవ్వలేని ప్రభుత్వం బడా కార్పోరేట్ పెట్టుబడిదారులకు భూములను ధారాదత్తం చేస్తున్నట్లు విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతకీ పేదల పక్షమా..పెట్టుబడిదారుల పక్షమా తెల్పుకోవాలని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కార్మికులు,కర్షకులు మహిళలు, పేదలు వ్యవసాయకార్మికులు కలిసి ప్రజా సంఘాల పోరాట వేధిక ఆధ్వర్యంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేస్తే ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి గుడిసెలు తీసివేయించి లాఠీచార్జిలు అక్రమ కేసులు బనాయించారని ఇదీ ఎంత వరకు సబబు అని వారు ప్రశ్నించారు. పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని

.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేధిక ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా సిఐటియు అధ్యక్షులు అశోక్,పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నాయకులు, మహిళలు, తదితరులు

డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం 2022నాటికి అందరికి ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని మోధీ వాగ్దానం చేశారని, నేటికి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వ భూములు కబ్జాలు అవుతున్నాయని, కోట్లాది రూపాయలు విలువ చేసేవి కనుమరుగు అవుతున్నాయని వారు విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు దాటినా పేదలకు 100గజాల స్థలానికి నోచుకోవటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9ఏళ్లు దాటినా దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నా కార్మికులకు కనీస వేతనాలు జిఓలు సవరించలేదని వారు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కార్మికులను ఆదుకోవటానికి జిఓలను సవరించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో డిఆర్‌ఓ లింగ్యానాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు అశోక్, చంద్రశేఖర్, ఐద్వా నాయకులు వినోద, మంగ ఎన్‌పిఆర్‌డి నాయకులు వెంకట్, రమేశన, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలపీర్, కృపాసాగర్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, గణేశ్, వెంకన్న, సబిత, రాజశేఖర్, ఉన్ని కృష్ణ,లింగస్వామి, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, పాల్గొన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లింగ్యానాయక్

జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లింగ్యానాయక్

వికారాబాద్,జులై 03, ప్రభాతవార్తః
జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) గా జి.లింగ్యానాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా విధలు నిర్వహించారు. పదోన్నతిపై వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా వచ్చినట్లు లింగ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి, ఇతర శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు
-సాయిబాబాకు భక్తుల ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్, జూలై 3, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్ పేజ్-3 కాలనీలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని బాబా ఆలయాలకు భక్తులు పొటెత్తడంతో రద్దీగా మారాయి. ఇక్కడిసాయిబాబా దేవాలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమం భక్తి, శ్రద్దలతో నిర్వహించారు. ఈసందర్భంగా సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి బాబాను దర్శించుకొని పూజలు చేశారు. ఉదయం అర్చకులు రాంబాబు, అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య బాబాకు అభిషేకం, అర్చనలు, కాగడహారతి, హోమం జరిపారు. చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించి అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. చౌదరిగూడ గ్రామస్తులు, పరసర కాలనీల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంద స్వామిదాస్, రడమల్ల బోజిరెడ్డి, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, నాయకులు బైరు వినోద్‌గౌడ్, బైరు విఘ్నేష్‌గౌడ్, తేజశ్రీ, చెట్టి రాముగౌడ్, పాశిండ్ల మల్లేశ్‌గౌడ్, చెరుకు భానుప్రసాద్‌గౌడ్, రాజ్ యలక్ష్మి, అమృత, కళావతి తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ శ్రీషిరిడి సాయిబాబా మందిరం, ద్వారకానగర్, వెంకటాపూర్ వైభవ్‌కాలనీ, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్ తదితర గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. బాబా ఆలయాల ఆవరణల్లో పలు చోట్ల భక్తులకు అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు.

పోటో: 3 జిటికె 1 చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు (సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్)

ముగిసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి చిన్న జాతర
-పెరుగు బసంతోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్త జనం
-వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు

వికారాబాద్,జులై 03, ప్రభాతవార్తః అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి చిన్న జాతర ఉత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఇందులో భాగంగా స్వామివారి పెరుగు బసంతోత్సవం కన్నుల పండుగా నిర్వహించారు. జాతర ముగింపు కార్యక్రమంలో భాగంగా స్వామివారు గరుడ వాహనంపై ఆలయ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు పాల్గొన్నారు. జాతరలో చివరి ఘట్టమైన పెరుగు బసంతోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయన నిర్వాహకులు స్వామివారి పల్లకి సేవతో పాటు పెరుగు బుడ్డినీ ఊరేగించి, ఆలయ ఆవరణలోని ధ్వజస్థంభంపై ఉంచారు. అనంతరం పెరుగు బుడ్డిని పగులగొట్టారు. ఈ పెరుగు బుడ్డి పెంకులను తీసుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈ పెంకులు, బీర్వాలో, వ్యాపార దుకాణాల్లోని గల్లా పెట్టేలో ఉంచితే డబ్బులు అధిక సంఖ్యలో వస్తాయని భక్తుల నమ్మకం. ఈ ఉత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయన అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా అన్ని పథకాలు చేపడుతున్నాం : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 3, ప్రభాతవార్త
మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ అన్ని పథకాలు విజయవంతంగ చేపడుతున్నామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాదికారులతో కలిసి హరితహారం, రెండవ విడత గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి, ఇంటి స్థలాల పంపిణీ, జిపి భవనాల నిర్మాణం, బిసి కులాల వృత్తులకు ఆర్థిక సహాయం, వైకుంఠధామాలకు విద్యుత్ సదుపాయం, పలు అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఆమె నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు విజయవంతంగ నిర్వహిస్తున్నామని సిఎస్‌కు కలెక్టర్ వివరించారు. రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లా అన్ని అభివృద్ధి రంగాల్లో జిల్లా ముందంజలో ఉందని, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో తమ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పథకాల అమలు విషయంలో ఎప్పటికపుడు అప్రమత్తంగ ఉంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పాలనలో గ్రామాలకు తండాలకు మహర్ధశ
-ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

కడ్తాల్,జులై 03 ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలకు, తండాలకు మహర్ధశ వచ్చిందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల పాలన సౌలభ్యం కోసం సీఎం కెసిఆర్ నూతనంగా తండాలను గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి ప్రజలకు పాలన మరింత చేరువ చేశారని వారు తెలిపారు. కడ్తాల్ మండలంలోని 9 తండాలకు 14 కోట్లు యాభై ఐదు లక్షల రూపాయలతో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి బిటి రోడ్ల నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ 2001 నుండి 2014 వరకు కెసిఆర్ తెలంగాణ ఉద్యమం చేసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టించి తెలంగాణ సాధించిన మహాపురుషులు కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం బిఆర్ఎస్ అని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. రైతన్న సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతుబంధు రైతుభీమా సకాలంలో ఎరువులు ఉచిత విద్యుత్‌తో పాటు రైతు వేదికలు నిర్మాణం చేపట్టి దేశ చరిత్రలో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. వృద్ధులకు ఒంటరి మహిళలకు, వికలాంగులకు పెన్షన్ అందిస్తూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు మనమందరం అండగా ఉండాలని వారన్నారు. తాగునీటికి మహిళలు ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకం చేపట్టి ఇంటింటికి నీరందిస్తూ కృష్ణ గోదావరిలను ఏకం చేస్తూ ప్రతి గుంటకు ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి ధ్యేయంగా ప్రగతి కార్యక్రమంలో పల్లెలు, పట్టణాలను తలపించే విధంగా ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లెప్రకృతి వనాలు, క్రీడా మైదానాలతో పాటు గ్రామాలను సర్వ సుందరంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవావత్ ఎంపిపి కమ్లిమొత్యానాయక్, జడ్పీటిసి జర్పుల

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మహిళలకు కుట్టు మిషన్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

కీసర, జులై3, ప్రభాతవార్త:
మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలోని ఎస్సి కమ్యూనిటీ హాల్‌లో నేషనల్ ఆకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఎన్‌ఏసి ఆధ్వర్యంలో జరిగిన మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభోత్సవంలో మంత్రి పాలొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెల్ఫ్ ఎంప్లాయిస్ టైలరింగ్ శిక్షణను ఉపయోగించుకోని స్వయం ఉపాధి చేసుకోగలరని కోరారు. శిక్షణకు తీసుకోవడానికి లేబర్ కార్డుతో పాటు ఆధార్‌కార్డును ఉపయోగించుకోవాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగాడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాల ద్వారా లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమీషనర్ వాణిరెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోకళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మీ, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కీసరలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్

కీసర, జులై3, ప్రభాతవార్త:
సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీసర ఎస్ఐ వెంకటేష్ అన్నారు. సోమవారం కీసర ప్రధాన చౌరస్తాలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఫోన్‌ల వచ్చే ప్రతి యాప్‌ని టచ్ చేయమని ఎన్నో మేసేజ్‌లు వస్తు ఉంటాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లో ఇలా చేస్తే లక్షలు వస్తాయని చెప్పగానే ఎదో ఆశపడి ఫోన్ టచ్ చేస్తే మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులు పూర్తిగా పోతాయన్నారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తామని కూడా కొందరు చెప్తారు అలా నమ్మి మోసపోకండి అని తెలిపారు. అసలు బ్యాంకు నుండి ఎవరు ఫోన్ చేయరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

నాగారం ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న నాగలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్‌రెడ్డి

కీసర, జులై3, ప్రభాతవార్త:
విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని నాగారం నాగలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 900 మందికి ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2022=23 సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా పదవతరగతి విద్యార్థులు అందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, బిక్షపతి, సత్తిరెడ్డి, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని వినతి

కీసర, జులై3, ప్రభాతవార్త:
అర్హులైన నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని కరీంగూడ సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని తహశీల్దార్ గౌరవత్సలకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరీంగూడ గ్రామ పంచాయతీ 2018కి ముందు రాంపల్లి గ్రామ పంచాయతీకి అనుసంధానంగా ఉండేదన్నారు. అప్పుడే కరీంగూడ గ్రామ ప్రజలు డబుల్ బెడ్‌రూం ఇండ్ల గురించి 75 మంది నిరుపేదలు ధరఖాస్తులు పెట్టుకోవడం జరిగిందన్నారు. కరీంగూడ గ్రామ ప్రజలకు రావాల్సిన వాటా గురించి తహశీల్దార్‌కి విన్నవించడం జరిగిందన్నారు. ఇందుకు తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

మేడ్చల్, జులై 3, ప్రభాతవార్త :
మేడ్చల్ మున్సిపాలిటిలోని 16వ వార్డులో రూ 10 లక్షల నిదులతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఉమా నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి పాడుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గీత, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు కమ్రుద్దీన్, బాల్‌రాజ్, బాబిరెడ్డి, సత్తయ్య, నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపల్ 16 వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనుల ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు...భారీగా పాల్గొన్న భక్తజనం

మేడ్చల్‌లోని సాయిబాబ ఆలయంలో పూజలు నిర్వహించిన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జులై 3, ప్రభాతవార్త : మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో మూడో సారి బీఆర్ఎస్ పార్టీ విజయం సాదించి సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని సాయిబాబాను కోరుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ దాత్రిక సింహం, మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, మాజీ జడ్పిటిసి శేలజ హరినాథ్, నాయులు రాజమల్లారెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్, మదూకర్, విష్ణుచారీ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ సాయిబాబ ఆలయంలో

మేడ్చల్‌లోని సాయిబాబ దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చన, అభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, హరతి, సాయంత్రం పల్లకి సేవ, ఊరేగింపు తదితర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున సాయిబాబా ఆలయానికి విచ్చేసి బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ దాత్రిక సింహం, కమిటి సభ్యులు, ప్రజా ప్రతినిదులు, ఆయా పార్టీల నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో...

శామీర్‌పేట, జూలై 3, ప్రభాతవార్త : శామీర్‌పేటలోని శ్రీసాయిముక్తిధామంలో శ్రీసాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు ఘనంగ జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీసాయిబాబాను దర్శించుకున్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శ్రీసాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగ భక్తులు భారీ సంఖ్యలో విచ్చేయటంతో ఆలయ ప్రాంగణం అంత కూడ భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు కూడ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. యజ్ఞీకులు బ్ర.శ్రీ.వే.ప్రతిష్టాచార్య అర్వపల్లి కామేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీసాయిముక్తిధామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన హారతి కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని శ్రీసాయిబాబాను భక్తులు దర్శించుకున్నారు. ఆ తరువాత జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ శ్రీముక్తానందస్వామి (కె.నరేంద్రబాబు), కె.లక్ష్మికుమారిల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగ శ్రీసాయిబాబ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.

శామీర్‌పేటలోని శ్రీసాయిముక్తిధామంలో (శ్రీసాయిబాబ ఆలయంలో) గురుపౌర్ణమిని పురస్కరించుకుని జరిగిన ప్రత్యేక పూజలు, పాల్గొన్న భక్తజనం, విద్యార్థులు

..అలియాబాద్ గ్రామంలో..

అలియాబాద్ గ్రామంలోని బస్టాప్ వద్ద ఉన్న శ్రీఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీసాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీసాయిబాబ ఆలయంలో పూజలు ఘనంగ జరిగాయి. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహ్మ, మాజీ ఉపసర్పంచు వర్ద సత్యనారాయణ, నాయకులు శ్రీహరి, హరిశంకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మండలాల్లో డబుల్ బెడ్‌రూంలు నిర్మించలేదు
- వీర్లపల్లి శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

కొందుర్గు, జూలై 3 (ప్రభాతవార్త) :
ఉమ్మడి మండలాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికి నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలను ఎందుకు నిర్మించలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం స్థానిక ఇందిర భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొందుర్గు, జిల్లెడ్ చౌదరిగూడెం మండలాల్లో ప్రభుత్వ భూములున్నప్పటికీ ప్రభుత్వ స్థలంలేదనే సాకుతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ డబుల్ బెడ్ రూంలను మంజూరు చేయించలేదని ఆయన ఆరోపించారు. ఖమ్మం కాంగ్రెస్ గర్జనకు ప్రజలు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించిన వాటిని అదిగమించి అంచనాకు మించి గర్జనకు తరలివచ్చి విజయవంతం చేశామన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అధికారం చేపట్టగానే డబుల్ బెడ్ రూంములను నిర్మించేందుకు స్వంత స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు 5 లక్షల మంజూరి చేసే జీఓపై తొలి సంతకం ముఖ్యమంత్రి చేస్తారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణస్టారెడ్డి, నాయకులు బోరిగ నరేందర్, గోవర్ధన్ గౌడ్, బ్యాగరి రవి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి మృతి...

మండల పరిధిలోని చిన్నఎల్కిచర్ల గ్రామ మాజీ సర్పంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరాటి లింగం సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వీర్లపల్లి శంకర్ చిన్నఎల్కిచర్లకు చేరుకొని మృతదేహంపై పుష్పగుచ్చం వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో నాయకులు కృష్ణారెడ్డి, శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కందివనం రాములు, గోపి నర్సింలు, జంగారి రవి, రమేష్ గౌడ్, ఆనంతరాములు, శివరాజ్ యాదవ్, శ్యాంసుందర్, శ్రీనుగౌడ్ తదితరులు ఉన్నారు.

రేపు జరగబోయే యువసమ్మేళనాన్ని విజవంతం చేయండి

-బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు

ఇబ్రహీంపట్నం, జులై 7, ప్రభాతవార్త: రేపు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబెద్కర్ చైరస్తా వద్ద జరగబోయే బిఆర్ఎస్ యువసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఓ సమావేశంలో మాట్లాడుతూ ఈ యువసమ్మేళనం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పర్యావేక్షణలో జరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని అందుకు యువతకు మరింత నైపుణ్యాన్ని అందిచడానికి ఎంకెఆర్ ఫౌండేషన్ తోడ్పాటునందిస్తుందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానికంగ పెద్దపెద్ద ప్రైవేటురంగ సంస్థలు ఏర్పాటు చేసి స్థానిక యవతకు ఉద్యోగవకాశాలు కల్పించేవిదంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పార్టీ శ్రేణులు, యువత రేపు జరగబోయే యువసమ్మేళనానికి పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

6 నుంచి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

మొయినాబాద్, జూలై 3 ప్రభాతవార్త: ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. ఈ మేరకు చేవెళ్ల మండల కేంద్రంలో ఎంపిడీవోకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 12796 పంచాయతీల్లో దాదాపు 50 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు తదితరులు ఉన్నారని అన్నారు. గత 20, 30 ఏండ్లగా పని చేస్తున్న వీరిని పర్మినెంట్ చేయలేదని, పనికి గుర్తింపు లేదని, ఉద్యోగ భద్రత లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం పిఆర్‌సిని అన్ని శాఖలకు ప్రకటించి పంచాయతీ కార్మికులను మరచి పోయిందని అన్నారు. ఈ డిమాండ్ల సాధనకే సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు దుద్దగు నర్సిమ, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

కీసర, జులై3, ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద విద్యార్థికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. 250 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 50 రూపాయల చొప్పున 12 వేల 500 రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కీసర సిఐని కలిసిన నాగారం కౌన్సిలర్

కీసర, జులై3, ప్రభాతవార్త: కీసర పోలీస్‌స్టేషన్‌కి నూతనంగా వచ్చిన సిఐ వెంకటయ్యను నాగారం మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బదనాపురం శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. సిఐని శాతువాతో సన్మానించి పూలబొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గూడూరు ఆంజనేయులుగౌడ్, మోకు జగన్‌మోహన్‌రెడ్డి, కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి, జలీల్ పాష తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలో ధృవీకరణ పత్రాలు తీసుకోవాలి

శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణపై బిఎల్ఓ, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించిన చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవ్, శంకర్‌పల్లి తహసీల్దార్ నయీముద్దీన్

శంకర్‌పల్లి, జూలై 03 ప్రభాతవార్త:
ఓటరు జాబితాలో చనిపోయిన ఓటును తొలగించుటకు సంబంధిత ఓటరు మరణ ధృవీకరణ పత్రం తీసుకోవాలని చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవ్, శంకర్‌పల్లి తహసీల్దార్ నయీముద్దీన్ తెలిపారు. మరణ ధృవీకరణ పత్రం లేని పక్షంలో పంచాయతీ సెక్రటరీ జారీ చేసిన ధృవీకరణ పత్రం తీసుకోవాలని అన్నారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని శంకర్‌పల్లి, నవాబ్‌పేట మండలాల్లోని బిఎల్ఓ, సూపర్‌వైజర్లతో శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2, 2023లో భాగంగా ఇంటింటి సర్వేలో వచ్చిన ఫామ్ 6, 7, 8లు తీసుకునేటప్పుడు సంబంధిత పత్రాలు తప్పనిసరిగా తీసుకుని ఫైల్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి బిఎల్ఓ, సూపర్‌వైజర్లు ప్రతి పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి కనీస సౌకర్యాలైన విద్యుత్, తాగునీరు, వికలాంగులకు ర్యాంపు, ఇంటర్నెట్ సౌకర్యం, టాయిలెట్లు ఉన్నాయో, లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే వివిఐపి ఓటు ఓటరు జాబితాలో సరిగ్గా ఉందో లేదో సరిచూసుకోవాలని అన్నారు.

పేకాట స్థావరంపై ఎస్ఓటి దాడులు

కీసర, జులై3, ప్రభాతవార్త:
కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపల్లి ఆర్ఎల్‌నగర్ కాలనీలో పేకాట ఆడుతున్న 8 మందిపై ఆదివారం రాత్రి ఎస్ఓటిలు దాడులు నిర్వహించారు. ఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆర్ఎల్‌నగర్ మధురనగర్ కాలనీలో ఓ నివాసంలో పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు దాడులు చేయడం జరిగిందన్నారు. 8 మొబైల్ ఫోన్‌లు, 16 వేల 30 రూపాయలు నగదును స్వాదీనం చేసుకున్నామన్నారు. పేకాట ఆడిన వారిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బద్దం మహేందర్‌రెడ్డి, మూర్తి శ్రీనివాస్, ఏర్లదండ్ల మహేష్, పురమని శివరెడ్డి, కోదూరి కరుణాకర్, పల్లపు మహేష్, పెద్దుల శ్రీనివాస్, రవీందర్‌లు పట్టుబడ్డారు. ఈ కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదమా..హత్యనా..?

-అనుమానాస్పదంగా రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి
-వెనుక నుంచి ఢీకొట్టిన తుఫాన్ వాహనం..
-కక్షతోనే చంపారంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ

వికారాబాద్, జులై 03, ప్రభాతవార్త: ప్రమాదమా..హత్యనా..అనే విధంగా ఓ వ్యక్తి అనుమానస్పధంగా మృతిచెందాడు ఈ సంఘటన ఆదివారం మోమిన్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని లచ్చనాయక్ తండాకు చెందిన మెగావత్ విఠల్(40) ఆదివారం ఉదయం అతని భార్య అనిత ం బైక్ పై సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బూర్గుపల్లి సమీపంలో వద్దకు రాగానే వె ంక ంచి అతివేగంగా వచ్చిన తుఫాన్ (కేఏ 06బి 9514) వాహనం వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న అనిత ఎగిరి కిందపడగా..విఠల్ తుఫాన్ ముందు భాగంలో ఇరుక్కుపోయాడు. అయినప్పటికీ వామనం ఆపకుండా సుమారు 900 మీటర్ల దూరం అలాగే ఈడ్చుకెళ్లడంతో విఠల్ కు తీవ్రమైన గాయాలయ్యాయి. అక్కడున్న వారు గమనించి అతన్ని 108 వాహనంలో సంగారెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఇదిలా ఉండగా వీరి గ్రామానికే చెందిన మెగావత్ మోతీలాల్..మృతుడు విఠల్ కు భూ తగాదాలు ఉన్నాయి. పాత కక్షల నేపథ్యంలో మోతీలాల్ మేనల్లుడు జైపాల్, అతని సోదరులు నరేందర్, పవన్ లు తూఫాన్ వాహనంతో సదాశివపేట్ నుంచి తమ ద్విచక్ర వాహనాన్ని వెంబడించారని, బూర్గుపల్లి సమీపంలోకి రాగానే తూఫాన్ వాహనంతో ఢీకొట్టారని మృతుడి భార్య అనిత పోలీసులకు తెలిపారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతునికి కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. బైక్ ం ఢీ కొట్టిన వాహనాన్ని పోలీసులు స్వా ధీనం చేసుకుని, నిందుతులు జైపాల్, నరేందర్, పవన్ లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదమా..లేక హత్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సిసి రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

ఘట్‌కేసర్, జూలై 3, ప్రభాతవార్త: సిమెంట్ రోడ్డు నిర్మాణంలో అధికారులు శ్రద్ధ వహించి పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని మేడపాటినగర్‌కాలనీలో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. మున్సిపల్ నిధులు రూ.16 లక్షలతో ఇక్కడ సిసి రోడ్డు వేస్తుండగా ఆయన వచ్చి పరిశీలించి పనులు నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్, సిబ్బందికి సూచించారు. వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి వెంట నాయకులు ఎం డి.నజీర్, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

మున్సిపల్‌లో వారాంతపు సంత వేలం రూ.3.01 లక్షలు

ఘట్‌కేసర్, జూలై 3, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అధికారులు వారాంతపు సంత బహిరంగ వేలం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, కౌన్సిలర్ల సమక్షంలో సంత వేలం వేయగా ఇద్దరు వేలం పాటలో పాల్గొన్నారు. పంతం శివకృష్ణ, టి.రాజేశ్‌లు వేలంలో పాల్గొనగా శివకృష్ణ అత్యధికంగా రూ.3,01,000లుగా పాడి సంత నిర్వహణ హక్కులను దకించుకున్నారు. ప్రతి శుక్రవారం ఎదులాబాద్ రోడ్డులో వారాంతపు సంత నిర్వహించాలని స ంతలో విక్రయాలు జరిపే వ్యాపారుల నుంచి రూ.25లు మాత్రమే వసూలు చేయాలని, చిరువ్యాపారులకు వేలం రుసుము వర్తించదని మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డిలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మర్రి అ ంజిరెడ్డి, కౌన్సిలర్లు బొక్క సంగీత, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలనకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు
-బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

బిజెపిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

మేడ్చల్, జులై 3, ప్రభాతవార్త :
ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వచ్ఛమైన పాలనకు ఆకర్షితులై రాష్ట్రంలో, దేశంలో బిజెపిలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నాడు. మేడ్చల్ మున్సిపాలిటికి చెందిన గౌలికర్ మహేష్, మహేష్ బాబుతో పాటు పలువురు యువకులు సోమవారం బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి విక్రంరెడ్డి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ వైపు అధికారంలో బీఆర్ఎస్ ఉండగా, మరో పక్క కాంగ్రెస్ పార్టీ ధనబలంలో మీడియాను మానేజ్ చేస్తూ ప్రజల్ని బయబ్రాంతులకు గురిచేస్తున్న తరుణంలో యువత బిజెపిలో చేరడం శుభపరిణామమని ఆయన అన్నాడు. ప్రదానమంత్రి నరేంద్రమోడి చేస్తున్న సుపరిపాలనతో దేశంలోనె కాకుండా ప్రపంచంలోనె భారతదేశం ఉన్నతంగా నిలిచిందన్

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ జూలై3,ప్రభాతవార్త : శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు లబ్ధిదారులకు నాలుగు లక్షల 50వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రకాష్ గౌడ్ చెక్కులను అందజేశారు.హమీదుల్లా నగర్ గ్రామానికి చెందిన వనజ, కృష్ణ యాదవ్, ప్రభాకర్లకు ప్రకాష్ చెక్కులు అందజేశారు. అనం తరం పిల్లోని గూడ,జూకల్ ,పెద్దషాపూర్,పాలమాకుల ,అల్లీకోల్ తండా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియుడు నీరెడ్డి రాజు ముదిరాజ్, సింగిల్ విండో చైర్మన్ దావణాకర్ గౌడ్,శ్రావణ్ గౌడ్,హమీదుల్లా నగర్ సర్పంచ్ వట్టేల సతీష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, నీళ్ల శ్రీధర్ గౌడ్,గుడాల కృష్ణ గౌడ్,ప్రవీణ్ గౌడ్, అశోక్ యాదవ్, జర్కికి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని వినతి

తలకొండపల్లి జూలై3,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 16,18,20లో గల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామస్థులు ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ తిరుపతి రావుకు స్థానిక ప్రజలు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 16,18,20లో గల 24,20 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొంతమంది ధనిక రైతులు కోర్టు ద్వారా అక్రమంగా పట్టాలు పొందడం జరిగింది.పట్టాలు పొందే ముందు కానీ ఆ తరువాత కూడా ఆ భూమి సాగులో లేదు.సాగులో లేకున్నా అట్టి ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెడుతున్నారని వెంటనే ధరణి పోర్టల్లో నిషేదిత భూమి లిస్ట్ కింద నమోదు చేసి అట్టి భూమి అమ్మకాన్ని ఆపాలని గ్రామంలో భూమిలేని పేదలకు పంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కానుగుల వెంకటయ్య,గుమ్మడి కురుమయ్య,గ్రామ ప్రజలు బాలు పవన్ దశరథ,వెంకటయ్య,లింగయ్య,బిచ్చమయ్య,బాలమ్మ,పెంటమ్మ,జంగమ్మ,అనసూయ,స్వాతి,యాదమ్మ,పాపయ్య,రాములు,చంద్రయ్య, సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

నిరహార దీక్ష చేస్తున్న నాయకులు

తలకొండపల్లి జూలై3,ప్రభాతవార్త : గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల చేయాలని రిలే నిరహార దీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ ,రేణు రెడ్డి,ఉప సర్పంచ్ బాలస్వామి,వార్డు మెంబర్స్ ఏదుల మహేష్, దేశముని రాములు,దుబ్బ చెన్నయ్య,కోల రమేష్ పవన్ వాల్మీకి ,ఊరుకొండ రామచంద్ర,జగన్ ,కొమ్ము చెన్నయ్య,శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య,ముత్యాలు,బుర్ర మహేష్,వెంకటయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయానికి సీసీ రోడ్డు

-ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.30లక్షలు మంజూరు

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

కొత్తూర్, జూలై 3, ప్రభాతవార్త : కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామ కమాన్ నుంచి అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్లేందుకు గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్ మామిడి వసుందరమ్మ సోమవారం ఈ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చొరవతో ఈ యొక్క సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే నిధుల నుంచి ఈ నిధులను మంజూరు చేయించారు. దీంతో సర్పంచ్ మామిడి వసుంధరమ్మ, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాం సుందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు గ్రామస్థుల తరపున రుణపడి ఉంటామన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో పెంజర్లలోనే అనంతపద్మనాభస్వామి ఆలయం ఉందని ఆ ఆలయంలో సకల వసతులు కల్పించి భక్తులకు పూర్తి సేవలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త బెజవాడ అనితారెడ్డి, ఉపసర్పంచ్ పాముల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేశాల జైపాల్, వార్డు సభ్యులు పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ వనం బాల్‌రాజ్, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, సీపీఎం ఎల్లయ్య, బీఎస్పీ ఇంద్రసేన, జగన్, దామోదర్‌రెడ్డి, దేశాల రమేష్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మాడ్గుల,జూలై03,ప్రభాతవార్త:- మాడ్గుల మండలంలోని నాగార్జున సాగర్ ప్రధన రహదారిలో మదనపురం సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించినట్లు సిఐ కృష్ణమోహన్ తెలిపారు.మృతి చెందిన మహిళకు 55సంవత్సరల వయస్సు ఉండిఉండవచ్చు అన్నారు.మృతదేహం దగ్గర రెండు గ్లాస్‌లు,ఒక్క స్టీల్ ప్లేటు ఉన్నాయన్నారు.దీంతో ఆ మహిళ చూట్టుపక్కన అడుకునే మహిళ అయిఉండవచ్చు అన్నారు.ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కృష్ణ మోహన్ తెలిపారు.

గురుపౌర్ణమి సందర్భంగా పూజలు చేస్తున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దంపతులు,తదితరరులు

నందిగామలో అన్నదానం చేస్తున్న తాండ్ర బ్రదర్స్

ఆమనగల్లులోని షిర్డీసాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శంకర్‌పల్లిలోని మేరు కుల గురువు శ్రీ శంకర దాసమయ్య జీవ సమాధికి మేరు బంధువులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన నిమ్మల శంకర్‌మేరు, జైబోలో తెలంగాణ సినీ డైరక్టర్ చిన్న

జడ్పీటీసీ దంపతులను సన్మానిస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు.

వైభవంగా గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలు

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి జూలై3,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహం స్వామి ఆలయంలో తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి మండల పూజలు నిర్వహించి హోమం జరిపించారు.లక్ష్మీ నరసింహం స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం మండల పూజలు పూర్తి సందర్భంగా తలకొండపల్లి ప్రజల సమక్షంలో శ్రీ లక్షీనమ నరసింహ స్వామిని తలుచుకుంటూ స్వామికి మొదట పాలతో అభిషేకం చేశాక తర్వాత బెల్లం పానకంతో చెక్కర పానకంతో అభిషేకం ,పసుపు కుంకుమ నీటితో అభిషేకం చేసి నీటితో శుభ్రంగా కడిగి గంధం కుంకుమ పువ్వులతో అలంకారులతో ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి నిర్మల శ్రీశైలం ,సర్పంచ్ లలిత జ్యోతయ్య ,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వార్డుసభ్యులు,యువకులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో...

నందిగామ జూలై3,ప్రభాతవార్త : మండల కేంద్రమైన నందిగామ శ్రీసాయి శివరామాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణం శ్రీ సాయి దివ్యనామ స్మరణతో మారుమ్రోగింది.శ్రీసాయినాథుని ఆలయం నిర్మించి ఏడాది గడుస్తున్న నేపథ్యంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్మాణ దాతలు తాండ్ర రామక్రిష్ణా రెడ్డి,తాండ్ర గోపాల్ రెడ్డి కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు ఈశ్వర్ యాదవ్,బి.శ్రీనివాస్ రెడ్డి నాయకులు నేరేళ్ల బాల్ రెడ్డి, జిల్లెల బాల్ రెడ్డి,మాడ్గుల విక్రం శర్మ,రాంబాబు, లింగంగౌడ్,శ్రీనివాస్,గ్రామస్థులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో...

ఆమనగల్లు, జులై03, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం భక్తులు భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండువగా జరుపుకున్నారు. పౌర్ణమి మహోత్సవ వేడుకలను పురష్కరించుకుని షిర్డీసాయి బాబా ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం 6:30ని.లకు సుప్రభాతం, కాగడహారతితో వేడుకలు ప్రారంభమై రాత్రి 7:15ని.లకు శేజాహారతి, తీర్థప్రసాద వితరణతో గురుపౌర్ణమీ వేడుకలు ముగిసాయి. సామూహిక వ్రతాలు, మధ్యాహ్నా హారతి, అన్నప్రసాదవితరణ, ధూప హారతి, పల్లకిసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయినాథుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకను పురష్కరించుకుని ఆలయ నిర్వహకులు వివిధ ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అన్ని వర్గాల ప్రజలు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. షిర్డీసాయినాథుని దర్శించుకున్న వారిలో ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, బికుమాండ్ల ధనలక్ష్మి శ్యాం సుందర్, సంధ్యబాబు, బికుమాండ్ల అనుధీప్ ఉన్నారు.

శంకర్‌పల్లి మండలంలో...

శంకర్‌పల్లి, జూలై 03 ప్రభాతవార్త: గురు పౌర్ణమి సందర్భంగా శంకర్‌పల్లి గ్రామంలోని రాజరాజేశ్వరి దేవాలయం పక్కన ఉన్న మేరు కుల గురువు అయిన శ్రీ శంకర దాసమయ్య జీవ సమాధికి మేరు బంధువులతో కలిసి సోమవారం పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో నిమ్మల శంకర్‌మేరు, జైబోలో తెలంగాణ సినీ డైరక్టర్ చిన్నలు పాల్గొన్నారు. మేరు బంధువులు కోరిన కోరికలు నెరవేరాలని శంకర దాసమయ్య, శ్రీ రాజరాజేశ్వరుడిని కోరినట్లు వారు తెలిపారు. అనంతరం దేవాలయంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు శీలంకోటి రవికుమార్ మేరు, మండల అధ్యక్షుడు శీలంకోటి పండుగ పాండు మేరు, నాగులపల్లి సంతోష్‌కుమార్ మేరు, శంకర్‌పల్లి మేరు కమిటీ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ పట్టణంలో...

షాద్‌నగర్, జూలై 03, (ప్రభాతవార్త) : గురుపౌర్ణమిని పురస్కరించుకొని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శిరిడి సాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జడ్పీటీసీ సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ...విద్యను, సంస్కారాన్ని నేర్పిన గురువును మనం ఎన్నటికి మరిపోవద్దని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలనని ఆ షిరిడి సాయిబాబాను కోరుకున్నాట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు శ్రవణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పల్లె బాట

పల్లె బాట కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ

షాబాద్, జూలై 3, ప్రభాతవార్త : ప్రజాప్రతినిధులు, నాయకులు చైతన్యవంతులై ప్రజాసమస్యలను పరిష్కరిస్తేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి 15రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న పల్లె పల్లెకు అవినాష్‌రెడ్డి కార్యక్రమాన్ని ఆయన మండలంలోని సోలిపేట పంచాయతీలో ప్రారంభించారు. అంతకుముందు సోలిపేట గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం చర్చిలో ప్రార్థనలు, పెద్దసోలిపేట మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా గ్రామంలో వాడల్లో పాదయాత్ర నిర్వహించిన అవినాష్ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. గతంలో గ్రామానికి అందించిన నిధులను అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఇంకనూ కావాల్సిన నిధుల కోసం సర్పంచ్ రమ్యకృష్ణ, ఎంపీటీసీ లతమహిపాల్‌రెడ్డి గ్రామ ప్రజలతో చర్చించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.... షాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించేందుకు పల్లెకు అవినాష్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ప్రతి పల్లెలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నట్లు వివరించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరగా వెంటనే రాజేంద్రనగర్ డిపో మేనేజర్‌తో సంప్రదించారు. గ్రామస్థుల పెన్షన్ల కోసం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం, విద్యుత్ స్తంభాల కోసం సంబంధిత అధికారులను మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింగ్‌రావు, మాజీ చైర్మెన్లు నక్క శ్రీనివాస్ గౌడ్, స్వప్నసింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మాజీ సర్పంచ్ దర్శన్, మాజీ ఎంపీటీసీ గోపాల్, ఉపసర్పంచ్ ఫయాజ్, సర్పంచులు శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ జడల రాజేందర్‌గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, దేవేందర్‌రెడ్డి, రాజుగౌడ్, ముఖరమ్‌ఖాన్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన బాబా దేవాలయాలు

శంషాబాద్ జూలై3,ప్రభాతవార్త : పవిత్రమైన గురుపౌర్ణిమి పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మండలంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు.శంషాబాద్‌లోని ధర్మగిరి ధర్మ సాయిబాబా ఆలయం ప్రభావా ఎంక్లేవ్‌లోని సాయిబాబా ఆలయంతో పాటు పలు శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.గురుబ్రహ్మా గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమ: అంటూ భక్తులు స్వామివారి ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ధర్మగిరి సాయిబాబా ఆలయంలో తెల్లవారుజాములోని వందల సంఖ్యలో భక్తులు వచ్చి బాబా దర్శనం కోసం బారులు తీరారు.మరోవైపు ప్రభవ ఎంక్లేవ్‌లోని సాయిబాబా ఆలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మ సాయి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారికి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మే చేపడుతున్నట్లు నోటీసులు అందజేస్తున్న సిఐటియు నాయకులు

-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న

ఇబ్రహీంపట్నం, జులై 7, ప్రభాతవార్త: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి,మధ్యాహ్న భోజన కార్మికుల యూనియర్ జిల్లా కార్యదర్శి స్వప్న డిమాండ్‌చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఈ నెల 10,11,12వ తేదిన సమ్మే చేపడుత్నునట్లు నోటీసులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గత సంవత్సరం బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెచుత్నునట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించినప్పటికి ఇప్పటివరకు వేతనాలు పెచలేదన్నారు.జిఓ 8 ప్రకారం రాష్ట్రంలోని 25వేల పాఠశాలల్లోని 54,201 మంది కార్మికులకు తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థకు అప్పజెప్పాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు.ఈ సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోచమెనని కృష్ణ,కొంగర కృష్ణ,కురుమయ్య, శేఖర్, బుగ్గరాములు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడంతో కాలుష్య నివారణ

క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ గూడ వెంకటస్వామి

జిల్లెడు చౌదరిగూడ, జులై 03,(ప్రభాతవార్త): గ్రామాల్లో మొక్కలు నాటడం వల్లన కాలుష్య నివారణ జరుగుతుందని చౌదరిగూడ గ్రామ సర్పంచ్ గూడ వెంకటస్వామి అన్నారు. సోమవారం గ్రామ పంచాయితీలోని తెలంగాణ క్రీడా ప్రాంగనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో మొక్కలు నాటడం వల్లన ఆహ్లాద కరమైన వాతవరణం ఏర్పాడుతుందని అన్నారు. ప్రజలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సహకరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మా రెడ్డి, దేవోజి, ఫీల్డ్ అసిస్టేంట్ ఉమావతి, రాజు తదితరులు ఉన్నారు.

వీరన్నపేట గ్రామంలో

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో సోమవారం టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ రైతులకు టెకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగ టెకు మొక్కలు పంపిణీ చేస్తుందని అన్నారు. మొక్కలను జాగ్రత్తగా పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం కోసం రిలే నిరహార దీక్ష

నిరహార దీక్ష చేస్తున్న నాయకులు

మాడ్గుల,జూలై03,ప్రభాతవార్త:- మండలంలోని అందుగుల వాగుపై వంతేన నిర్మించాలని గ్రామాస్తులు సోమవారం గ్రామంలో రిలే నిరహార ధీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇర్విన్ నూతన మండలం చేసి కనీసం రవాణా వసతి కల్పించకుండా నూతన మండలంలో ఎలా కలుపుతారని మండింపడారు.కొన్ని దశబ్దాల కాలం నుండి పలు మార్లు ఎమ్మెల్యేలకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని వారు అన్నారు. అందుగుల నుండి గిరికొత్తపల్లి వరకు కనీసం రోడ్డు సౌకర్యం కూడ లేదని.తక్షణమే వాగుపై వంతేన నిర్మించి అందుగుల గ్రామాని సూతన మండలంలో కలపాలని డిమాండ్ చేశారు.లేకుంటే యధావిధిగా మాడ్గుల మండలంలోనే కొనసాంగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల శేకర్‌గౌడ్,బండపల్లి మధు,శ్రీనివాస్,సైదులు,దామర్ల శ్రీనువాస్ ప్రజాపతి,బషీర్,వెంకట్, శ్రీను,అంజీ, వెంకటయ్య,రమేష్,నర్సిహ్మ,షరీఫ్,శివకృష్ణ,వెంకటయ్య,శ్రీనివాస్,కృష్ణయ్య,శ్రీశైలం రాజ గోపాల్,నరేష్,వేణుగోపాల్,ఇస్మాయిల్,వెంకటయ్య దశరథం,లక్ష్మణ్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మొయినాబాద్, జూలై 3 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొయినాబాద్ ఎమ్మార్వో అశోక్‌కుమార్, టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీశ్రీనివాస్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని చిలుకూరు జడ్‌పిహెచ్ఎస్‌లో సోమవారం వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం వల్ల మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయని అన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణ, వ్యవసాయ పొలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థుల్లో ఉంటుందని అన్నారు. యువతీయువకులు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, గణేష్, శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు గ్రామంలో జడ్‌పిహెచ్ఎస్‌లో మొక్కలు నాటిన మొయినాబాద్ ఎమ్మార్వో అశోకకుమార్, టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీశ్రీనివాస్

విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

శంకర్‌పల్లి, జూలై 03 ప్రభాతవార్త: వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమిని పురస్కరించుకుని పొద్దుటూరు జడ్పీ హైస్కూల్, పిల్లిగుండ్ల ప్రైమరీ స్కూల్, కొండకల్ తండా ప్రైమరీ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్, ఫౌండేషన్ సభ్యులు నాయుడు, చిన్న కలిసి సోమవారం స్కూలు బ్యాగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ బాధ్యత గల ఒక గురువుగా వాల్మీకి ఫౌండేషన్ సహకారంతో మండలంలోని ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కూలు బ్యాగ్గులు, సైకిళ్లు, స్పోర్ట్స్ కిట్లు అందించడం జరుగుతోందని అన్నారు. ఇవి విద్యార్థులు మధ్యలోనే బడి మానివేయకుండా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు. తల్లిదండ్రులకు ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని అన్నారు. విద్యార్థులు దాతలు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని, అంకిత భావంతో చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగయ్య, పిల్లిగుండ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలమణి, కొండకల్ తాండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను వ్యాపార సంస్థలుగా మార్చుతున్న ప్రైవేట్ పాఠశాలలు

బుక్స్, స్టేషనరీ, నోట్‌బుక్స్ చూపిస్తున్న ఏబీవీపీ నాయకులు

షాబాద్, జూలై 3, ప్రభాతవార్త : విద్యావ్యవస్థను వ్యాపార సంస్థలుగా ప్రైవేట్ పాఠశాలలు మార్చుతున్నాయని ఏబీవీపీ శంషాబాద్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని హోళిస్పిరిటి హై స్కూల్ పాఠశాలలో బుక్స్, నోట్‌బుక్స్, స్టేషనరీ సామాను అమ్ముతున్న వాటిని పట్టుకుని మండల విద్యాధికారి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హోళిస్పిరిట్ హైస్కూల్‌లో ఐఐటి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారని, పాఠశాలలోనే బుక్స్, నోట్‌బ

వార్డెన్‌ను మార్చాలంటూ ధర్నా చేపట్టిన విద్యార్థులు
-మెనూ ప్రకారం భోజనం అందించట్లేదని విద్యార్థుల ఆందోళన

చౌడాపూర్ జూలై3,ప్రభాతవార్త :
మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వార్డెన్ బాలచందర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు.మెనూ ప్రకారం భోజనం అందించట్లేదని కుళ్లీన కూరగాయాలు,పురుగులు పట్టిన పప్పు,బియ్యంతో నాణ్యత లేకుండా వడ్డిస్తున్నారని విద్యార్థుల ఆగ్రహం వ్యక్తం చేశారు.గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు దాదాపు 6 కిలోమీటర్లు నడిచి మండల కేంద్రానికి చేరుకుని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.వార్డెన్‌ను ప్రశ్నిస్తే విద్యార్థులపై దాడి చేస్తున్నారని,వార్డెన్ రోజు పాఠశాలలోనే మధ్యం సేవిస్తున్నారని సమస్యలు చెబితే బూతులు తిడుతున్నారని మాకొద్దు ఈ వార్డెన్ అని నినాదాలు చేస్తూ విద్యార్థులు వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి వార్డెన్ బాలచందర్‌పై చర్యలు చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థులు చేపట్టిన ధర్నాకు మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య,యువమోర్చా అధ్యక్షుడు శరత్,గిరిజన నాయకుడు వెంకట్,మద్దతు తెలుపుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వార్డెన్‌ను తొలగించి,విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు.విద్యార్థులు వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ అశోక్ కుమార్‌కు వినతిపత్రం అందించారు.తహసీల్దార్ అశోక్ కుమార్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి,సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చౌడాపూర్ జూలై3,ప్రభాతవార్త :
మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కోస్గి మనోహర్ అనే యువకుడు మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ అందుబాటులో లేకపోవడంతో,మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్యతో బాధిత కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి,కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామపెద్దలు అచ్చయ్య,మల్లయ్య,కాసాని యువసేన సభ్యులు,రాఘవేందర్, శివ, భాను,క్రిష్ణ,రవి,పవన్,ఎండి దస్తగిరి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ 5 కోట్ల 60 లక్షలు మంజూరు

నిధులు మంజూరు పత్రాన్ని ప్రజాప్రతినిధులకు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ జూలై3,ప్రభాతవార్త :
శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి ఐదు కోట్ల 60 లక్షల రూపాయలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ ఉత్తర్వులను మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌కు సోమవారం అందజేశారు. గ్రామపంచాయతీగా ఉన్న శంషాబాద్‌ను పురపాలక సంఘంగా పదోన్నతి కల్పిస్తూ దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీని ఏర్పాటు చేసింది.ప్రస్తుతం ఉన్న కార్యాలయం ఇరుకుగా ఉండడంతో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ గతంలో ప్రభుత్వానికి లేఖ అందజేశారు.దీనితో నూతన భవన నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వ ఇటివల ఆదేశాలు జారీ చేసింది హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి కోత్వాల్ గూడ వెళ్లే దారిలో సింప్లెక్స్ సమీపంలో నూతన భవన నిర్మాణానికి స్థలాన్ని కూడా కేటాయించింది.ఈ స్థలంలో అన్ని హంగులతో భవనాన్ని నిర్మించడానికి అనుమతి లభించడం పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కమిషనర్ భోగేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకుడు కోనమోల్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.వెంటనే భవన నిర్మాణాన్ని ప్రారంభించి త్వరలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి సూచించారు.

అధ్వానంగా మారిన వ్యవసాయ శాఖ పనితీరు

మర్పల్లి జులై 03ప్రభాతవార్త : సోమవారం నాడు మర్పల్లి మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు బట్టు లలీత రమేష్ అధ్యక్షతన జరిగింది.మర్పల్లి మండల కేంద్రంలో నకిలీ విత్తనాలు,నిషేదిత విత్తనాలు మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారని బుచన్‌పల్లి ఎంపీటీసీ బాల్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వం నిషేదించిన గయాసిల్ గడ్డి మందులు కర్ణాటక నుండి తేచ్చి ఇక్కడ రైతులుకు విక్రయిత్తున్నారని అన్నారు తనే స్వయంగా సమాచారం ఇస్తే మీరు ఫలానా వారు ఫిర్యాదు చేశారని షాపు యజమానికి చెప్పడమేమిటని ఏవోను నిలదీశారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూఫర్టిలైజర్ షాప్స్‌ల వారి వద్ద కొందరు అవినీతికి పాటుపడుతున్నారు అని వారు అరోపించారు. వ్యవసాయ అధికారులు సమయపాలన పాటించడం లేదని వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి ఆరోపించారు.వ్యవసాయ శాఖ పనితీరు పట్ల పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాలలో విద్యుత్ సమస్యలున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని విద్యుత్ సమస్యలను అధికారులు వేంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో నీటి లీకేజిలు ఉండకుండాచూడాలని పారిశుధ్యం పాటించాలని ఆమె అన్నారు.మర్పల్లి నుండి మెమిన్‌పేట్ మండలానికి తరలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలను తిరిగి మర్పల్లికి తరలించాలని తద్వర అందరికి అందుబాటులో ఉంటుందని జడ్పిటిసి మధుకర్ ఎంపీపీ లలీత రమేష్ అన్నారు. ఈసమావేశంలో రైతు సంఘం అధ్యక్షులు నాయబ్ గౌడ్ సోయల్ ఎంపీడీవో రాజ మల్లయ్య ఆర్ ఐ మాధవరెడ్డి ఎంఈఓ లు నాయకలు అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ లలీత రమేష్

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరిస్తున్న కమ్మరి భూపాలచారి

తిమ్మాపురం గ్రామంలో మహాజనసంపర్క్ అభియాన్‌లో ప్రజల వద్దకు బిజెపి

'జన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు

బిజెపితోనే దేశంలో సుస్థిర పాలన

కొత్తూర్ మండలంలో....

కొత్తూర్, జూలై 3, ప్రభాతవార్త : బీజేపీ నిర్వహిస్తున్న మేరా బూత్-సబ్ సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా కొత్తూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకుడు నాగరాజు చారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో కొత్తూర్ మండలం విస్తారక్ ఎస్సీ మోర్చా తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు తాడ పెరియా స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, దేపల్లి ఆశోక్‌గౌడ్, దొడల వెంకటేష్ యాదవ్, రణదీర్‌గౌడ్, రఘుగౌడ్ తదితరులు ఉన్నారు. ఈసందర భ్ంగా తాడ పెరియా స్వామి మాట్లాడుతూ.... కొత్తూర్ మండలంలో బూత్‌లు బలంగా స్వశక్తికరణ చేయాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో బీజేపీ బలంగా ఉంటేనే షాద్‌నగర్‌లో బీజేపీ ఎమ్మెల్యేను గెలిపించుకోగలమన్నారు. సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న నియంతృత్వ, నిరంకుశ, కల్వకుంట్ల కుటుంబ పరిపాలన వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, భవిష్యత్తు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... 9ఏళ్ల నరేంద్రమోడి పాలనను సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తూ, భవిష్యత్ ఎన్నికల్లో షాద్‌నగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ పోలింగ్ బూత్‌లను బలపర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో శేఖర్‌గౌడ్, నాగని ప్రవీణ్, విశ్వజి, సందీప్‌సింగ్, నాగని శ్రీశైలం, ఆదిత్య ఉన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో...

జిల్లెడు చౌదరిగూడ, జులై 03,(ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి అందుతున్నాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. సోమవారం బిజెపి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య ఆధ్వర్యంలో జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల, వీరన్నపేట గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో సైనికుల్లా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బిజెపి మహిళామోర్చా ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో...

తలకొండపల్లి జూలై3,ప్రభాతవార్త : మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బూత్ స్వశక్తికర్ణ అభియాన్ పనులను వీక్షించడానికి తమిళనాడు నుండి వచ్చిన బిజెపి విస్తరక్ షణ్ముగా సుందర్ సోమవారం తలకొండపల్లి మండలంలో పరిధిలోని రాంపూర్ మెదక్‌పల్లి,సౌదరపల్లి గ్రామాల బూతులలో పనులు పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా ఇంటింటి బిజెపి కార్యక్రమం చేపట్టి బిజెపి పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్,ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్కి కుమార్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి హరికాంత్ బూత్ అధ్యక్షు డు రాంపూర్ ప్రవీణ్,సంగాపల్లి నరసింహ,మెదక్‌పల్లి శీను,పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

కందుకూరు, జులై 3, ప్రభాతవార్త: కేంద్రంలో ప్రధాని నరేంద్రమోది సమర్థవంతమైన నాయకత్వంలో 9 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పాలనలో దేశ ప్రతిష్ట పెరిగిందని ప్రజలకు సుస్థిర పాలన అందుతుందని కందుకూరు ఎంపిపి మంద జ్యోతిపాండు పేర్కొన్నారు. బిజెపి అధ్వర్యంలో జరుగుతున్న మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం సోమవారం మండల పరిదిలోని తిమ్మాపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోది నాయకత్వంలో పెరిగిన భారతదేశ ప్రతిష్ట వంటి అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమరేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మన్, పాండు, నర్సింహ్మ, కుమార్, వెంకటేష్, రాము, మధుగౌడ్, రవీందర్, శ్రీ కాంత్, యాదగిరి, కిషన్,జగన్, హరిబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం కేంద్రంలో

ఇబ్రహీంపట్నం, జులై 7, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిది ఏండ్ల సుపరిపాలన,ప్రజాల అభివృద్ధికే తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు 'జన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని తీసుకొచ్చిది.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచాల మండల ఇంచార్జి శ్రీనివాసన్ (పుదుచ్చేరి రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి) పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొగిరెడ్డి లచ్చిరెడ్డి,విజమూరు వెంకట్ రెడ్డి,జిల్లా నాయకులు జంగయ్య గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,నారాయణ రెడ్డి,నర్సింహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి

-ఎమ్మెల్యేపై జడ్పీటీసి ప్రశంసల జల్లు

ఆమనగల్లు, జూలై03, ప్రభాతవార్త:
ఆమనగల్లు మండల కేంద్రానికి డివిజన్ స్థాయి కార్యాలయాలను తీసుకువచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని జడ్పీటీసి అనురాధపత్యనాయక్ అన్నారు. అన్ని డివిజన్ స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూన్నారని, ఆమనగల్లును అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు జైపాల్‌యాదవ్ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ లక్ష్యం నెరవేరుస్తున్నారని ఆమె వెళ్ళడించారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ విలేకరులతో మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోనే ఆమనగల్లు మండల కేంద్రానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, మండలాల విభజనతో పట్టణం కాస్త ఇబ్బందులు ఎదుర్కుంటుందన్నారు. దీంతో ప్రజా డిమాండ్‌లను పరిగణలోకి తీసుకుని ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ డివిజన్ కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి దశల వారీగా కార్యాలయాలను సాధిస్తున్నారన్నారు. ఇప్పటికే ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంపు, న్యాయస్థానం, ప్రభుత్వ కళాశాల సొంత భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మోడల్ గ్రంథాలయ భవనం, పోలీస్‌శాఖ ఏసిపి కార్యాలయం, వ్యవసాయశాఖ డివిజన్ కార్యాలయం తీసుకువచ్చారన్నారు. ఆమనగల్లు పట్టణ అభివృద్ధికి రూ. కోట్ల రూపాయాల నిధులను రాబట్టి అభివృద్ధి కాంక్షిస్తున్నారన్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దీంతోపాటు రూ. 2కోట్లతో బంజార భవన్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయన్నారు. పూర్వ సమితీ ప్రాభవాన్ని కాపాడేందుకు జైపాల్‌యాదవ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ కొనియాడారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి ఏసిడి ఎఫ్‌సి ద్వారా రూ. 15కోట్లు వచ్చేలా ఎమ్మెల్యే కృషి చేశాడన్నారు. ఈనిధులతో పట్టణంలో రహదారులు, అంతర్గత కాల్వలు, మినీ ట్యాంక్‌బండ్, పార్కులు వంటి బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆమనగల్లు పట్టణానికి డివిజన్ కార్యాలయాలు రావడంతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు పరిపాలన సౌలభ్యం పెరిగి ప్రజలకు త్వరితగతిన ప్రభుత్వ సేవలందుతాయని జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమనగల్లు పూర్వ వైభవానికీ కృషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌పై అనురాధపత్యనాయక్ ప్రశంసల జల్లు కురిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టి. రామకృష్ణ, ఉప్పల రాములుయాదవ్, సయ్యద్ ఖలీల్, పూసలి సత్యం, వస్పుల సాయిలు, రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, వడ్డెమోని శివకుమార్, లండం యాదయ్య, జంతుక అల్లాజీ, గణేశ్ నాయక్, లండం మహేశ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ అనురాధపత్యనాయక్

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తాండూరు, జూలై 3, ప్రభాతవార్త : తాండూరులో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని పట్టణ సమీపంలోని కోకట్ మార్గంలో ఉన్న సాయిబాబా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి మేలుకోలుపు, సామూహిక క్షీరాభిషేకం, మహానైవేద్యం, మధ్యాహ్న హారతి, అన్నదానం, సాయంత్రం దూపహారతి, రాత్రి పల్లకి సేవా, శేషహారతి వంటి కార్యక్రమాలు ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తాండూరు పట్టణంతోపాటు వివిద ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు ఆలయంలో సాయి భక్తుల భజన కీర్తనలు భక్తి పారవశ్యంతో ఆలపించారు. అదేవిదంగా పలువురు పట్టణ ప్రముఖులు, నేతలు బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మరో వైపు పట్టణంలోని పలు దేవాలయాల్లో కూడ గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణ సమీపంలోని చించోళి మార్గంలోని బాలాజీ నగర్, మల్‌రెడ్డిపల్లి రోడ్డు మార్గంలో ఉన్న సాయిబాబా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్ యాదవ్, చంద్రకళ దంపతులు స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్, ఆలయ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ముఖ్యమంత్రి కెసిఆర్ 3వ సారి తెలంగాణ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని ఆకాంక్షిస్తూ వడ్లనందు ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకుడు వడ్ల నందు -మంధురరాణి దంపతులు వికారాబాద్ మండలం ద్యాచారం సాయిబాబా దేవాలయంలో సోమవారం యజ్ఞం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతఓ పాటు యజ్ఞ కార్యక్రమం అనంతరం నిర్వహించిన పల్లకి సేవలో వడ్ల నందు, మధురాణి దంపతులు పాల్గొన్నారు.గురుపౌర్ణమి సందర్భంగా తన గురువులైన డాక్టర్ విరయ్య,డాక్టర్ అంజయ్యలతో పాటు రాజకీయ గురువు అయిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి తదితరులను వడ్ల నందు శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ....తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బ్యాతలు చేపట్టిన రాష్ట్రాన్ని అని రంగాల్లో ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ 3వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిసూనత ద్యాచారం సాయిబాబా దేవాలయంలో యజ్ఞం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కామిడి చంద్రకళ కమాల్ రెడ్డి,ధారుర్ మండల పరిషత్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ, హనుమంత్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైరనమన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు,కొండాపూర్ కలాన్ సర్పంచ్ తోట పరమేష్,కౌన్సిలర్ చందర్ నాయక్,ధారుర్ మండలానికి చెందిన నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,సర్పంచ్ బంటారం మండలానికి చెందిన సర్పంచ్‌లు నరసింహ రెడ్డి,శ్రీనివాస్ ,నర్సింలు,ఎల్లయ్య,ద్యాచారం నర్సింలు,రాజేందర్ గౌడ్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కొనసాగుతున్న ఓటరు జాబితా పరిశీలన

తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఎంఆర్ఓలు

కొడంగల్,జూలై 3ప్రభాతవార్త
కొడంగల్ నియోజకవర్గానికి సంభందించి ఓటరు జాబితా పరిశీలిన కార్యక్రమం గత మూడు రోజులుగా కొనసాగుతుంది.ఈ మేరకు కొడంగల్,మక్తల్,నారాయణపేట్ మండలాలకు సంభందించిన ఎంఆర్ ఓలు బుచ్చయ్య,తిరుపతయ్య,గాయత్రిలతో పాటు కొడంగల్ డిప్యూటీ తహశీల్దార్‌లు సురేష్‌కుమార్ తదితర అధికారుల బృంధం సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ జాబితా ప్ర క్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నూతన ఓటరు నమోదు,చనిపోయిన వారి పేర్ల తొలగింపు,ఫారం నెంబర 6,7,8లకు సంభందించిన అంశాలపై పరిశీలన చేపడుతున్నట్లు తెలిపారు.

హరితహారం కోసం మొక్కలను సిద్ధం చేసుకోవాలి : డీఎల్‌పీఓ శంకర్‌నాయక్

కొడంగల్,జూలై 3ప్రభాతవార్త
వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో హరితహరం కోసం మొక్కలను సిద్ధం చేసుకోవాలని డీఎల్‌పీఓ కె.శంకర్‌నాయక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అన్నారకం,నాగారం,చిట్లవల్లి తదితర గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలంలో ప్రభుత్వం చేపట్టనున్న హరితహరం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లకు సూచించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం వందశాతం పనులు చేయించాలని ఆదేశించారు.తడి చెత్త,పొడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారు చేయించాలని పేర్కొన్నారు.అనంతరం చిట్లపల్లి గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న లేఔట్‌ను తొలగించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ అనుమతితో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు ప్రధానంగా గ్రామపంచాయతీలో సమయ పాలన తప్పకుండా పాటించాలని సూచించారు.గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోని నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ శంకర్‌నాయక్

మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరణ

**బొంరాస్‌పేట్,జూలై3,ప్రభాతవార్త ఃఃః